యువకుడి ఆత్మహత్య

దహెగాం,ఏప్రిల్ 21 : పెసర్‌కుంట గ్రామానికి చెందిన జమ్మిడి కిరణ్ కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు. వైద్యం చేయించుకున్న ప్పటికీ నయం కాకపోవడంతో శని వారం ఉదయం గ్రామ సమీపంలోని పెద్దవాగు వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు .ఈ విషయాన్ని గమ నించిన కుటుంబ సభ్యులు జమ్మిడి కిరణ్‌ను కాగజ్‌నగర్‌కు తరలించి వైద్యం అందించగా మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి సోదరుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కందూరి రాజు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

వాంకిడి, ఏప్రిల్ 21 : మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్ సమీపంలో శనివారం రాత్రి టాటాసు మోలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో జూని యర్ అసిస్టెంట్లు జమునాదాస్, భూనేశ్ వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మండలానికి చెందిన ఆసిఫ్ 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలి పారు. రేషన్ బియ్యంతో పాటు పట్టు బడ్డ టాటా సుమో వాహనాన్ని వాంకిడి పోలీస్ స్టేషన్‌కు తరలించి నట్లు పేర్కొన్నారు.

తలసేమియా బాధితులకు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 21 : బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి) వైద్యం నిమిత్తం మంచిర్యాల నుంచి బెంగళూర్‌లో గల భగవాన్ మహావీర్ జేన్ దవాఖానకు ఆరుగురు చిన్నారులను ఆదివారం గోర్కాపూర్ రైలులో పంపించినట్లు మంచిర్యాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాసులు తెలిపారు. బోన్ మారో మార్పిడితో తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తు లకు వ్యాధి పూర్తిగా నయమవుతుం దని సూచించారు. చిన్నారులు, తల్లి దండ్రుల వెంట సహాయంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్‌ను పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, చుంచు శంకర్ వర్మ, ముల్కల సత్యనారాయణ రెడ్డి, వ్యాధిగ్రస్తులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

అర్ధరాత్రి అకారణంగా రోడ్లపై తిరగవద్దు

- ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య
- ఆపరేషన్ చబుత్రాలో భాగంగా 75 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఏప్రిల్ 21 : అర్ధ రాత్రి అకారణంగా రోడ్లపై ఎవరూ తిరగకూడ దని హెచ్చరించారు. శనివారం అర్ధరాత్రి జిల్లా కేంద్రంలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. ఇందులో భాగంగా దాదాపు అకారణంగా రోడ్లపై తిరుగుతున్న 75 మంది యువకులను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవ రణలో అవగాహన కల్పించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్లపైకి రాకూడదని అత్యవసర సమయాల్లో మినహా మిగతా అనవసర సమ యాల్లో బయటకు వచ్చి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడవద్దని సూచించారు. కార్యక్ర మంలో అసిస్టెంట్ కమాండెంట్ సీఆర్పీఎఫ్ రాకేశ్, ఆసిఫాబాద్, రెబ్బెన, వాంకిడి, కెరమెరి, సీఐలు, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ ఫోర్స్, 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.

యువకులతో మాట్లాడుతున్న డీఎస్పీ సదయ్య

చేయి చేయి కలిపి..బోర్‌వెల్ ప్లాట్ ఫాం నిర్మించి..

- అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మించిన గ్రామస్తులు

గ్రామస్తులు నిర్మించుకున్న బోర్‌వెల్ ప్లాట్ ఫామ్

కాసిపేట, ఏప్రిల్ 21 : కాసిపేట మండలంలోని దేవాపూర్ పంచాయతీ లోని అచ్యుత్ రావు గూడెంలో తాగు నీటి బోరుబావికి ప్లాట్ ఫామ్‌ను గ్రామస్తులు స్వయంగా నిర్మించుకున్నారు. గ్రామంలోని బోర్‌వెల్ ప్లాట్ ఫామ్ పూర్తిగా ధ్వంసం కాగా మరమ్మతు చేపట్టాలని కోరుతూ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదన్నారు. బోర్ వెల్ ప్లాట్ ఫామ్ చుట్టూ మురుగునీరు నిలిచి తాగునీరు కలుషితం అవుతుందని, అనారోగ్యాలకు గురవుతున్నామని చెప్పినా పట్టించుకోలేదన్నారు. దీంతో అందరం కలిసి ప్లాట్ ఫాం నిర్మించుకున్నామని గ్రామస్తులు తెలిపారు.

బీఆర్ఎస్‌నే గెలిపించాలి

- బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 21: పెద్దపల్లి పార్ల మెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలి పించాలని చంద్రవెల్లి గ్రామస్తులను కొప్పుల ఈశ్వర్ అభ్యర్థించారు. బెల్లంపల్లి మండలం లోని చంద్రవెల్లి గ్రామంలో ఆదివారం నియోజకవర్గ మీడియా అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్ సోదరుడు కొమ్మెర జనార్ద న్‌రావు ఇంట్లో జరిగిన ఉపనయన మహో త్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పెద్దపల్లి పార్ల మెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీఆర్ఎస్ బెల్లం పల్లి మండల అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, చంద్రవెళ్లి మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్, నాయకులు కొమ్మెర లక్ష్మణ్, అశోక్‌గౌడ్, పాయవేణి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రవెల్లిలో శుభకార్యానికి హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బాధిత కుటుంబానికి పరామర్శ

కాసిపేట, ఏప్రిల్ 21 : కాసిపేట మండలం లోని కోమటిచేను గ్రామానికి చెందిన బెడ్డల మౌనిక ఇటీవల ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదివారం సాయంత్రం పరామర్శించారు. ముందుగా మౌనిక చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నవనందల చంద్రమౌళి, బీఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామ టెంకి వాసుదేవ్, సంకుడి సురేశ్, కుమ్మరి సంతోష్, జాడి శేఖర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూత

మందమర్రి, ఏపిల్ 21: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు రెండవ జోన్‌లో ఇటీవల తల్లిదం డ్రులు మరణించడంతో అనాథలైన చి న్నారులు హార్థిక్, కార్తీక్‌కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక చేయూ తనందించారు. స్థానికుల ద్వారా నిరు పేదలైన చిన్నారుల దీనస్థితిని తెలుసుకున్న మందమర్రి పట్ట ణంలోని సింగరేణి పాఠశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం రెండవ జోన్‌లోని చిన్నారుల అమ్మమ్మ ఇంటికి వెళ్లారు. పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్న సభ్యులు విరాళాలుగా సేకరించిన 22 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ చిన్నారుల తండ్రి శ్యామ్ గతంలోనే కూలీ పనులకు వెళ్లి ప్రమాదవశాత్తూ మృత్యువాత పడగా తల్లి భూమక్క అనారోగ్యంతో మరణించడం బాధాకరమన్నారు. చిన్నారులను ఆదుకునేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆర్థిక సాయం అందజేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

పూలే దంపతుల విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ

కన్నెపల్లి, ఏప్రిల్ 21 : కన్నెపల్లి మండలంలోని జజ్జరవెల్లిలో ఆది వారం మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్ర హాల నిర్మాణానికి మాలి కులస్తులు భూమి పూజ చేశారు. పూలే వారసులమైన మాలి కుల స్తుందరం పూలే దంపతులు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే ఉద్దే శ్యంతో పూలే దంపతుల విగ్రహాల ఏర్పా టుకు పూనుకున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాలి కులస్తులు పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మాలి కులస్తులు

బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు

క్యాన్సర్ బాధితురాలికి సాయం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరి ధిలోని ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న శివార్ల సాయమ్మకు ఆదివారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. రామకృష్ణాపూ ర్‌లోని గణేశ్‌నగర్‌కు చెందిన సాయమ్మ రెండేళ్ల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కదలలేని పరిస్థితిలో ఉంది. వైద్యం చేయించుకోడానికి డబ్బులు లేక అవస్థల పడుతున్నది. ఈ విషయం తెలుసుకొని ఆత్మీయ చారిట బుల్ ట్రస్ట్ సభ్యులు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించి మానవత్వం చాటుకు న్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి సాయ మ్మకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు బీ. లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు ఏ.కుమార్, కోశాధికారి శరత్‌బాబు, సభ్యులు బీ. తిరుపతి, జే శ్రీనివాస్, ఎల్ మహేందర్, మల్లేశ్, బీ. సంపత్, ఈ. వెంకటేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సోమినికి ఆర్టీసీ బస్సు

బెజ్జూర్, ఏప్రిల్ 21 : సోమిని గ్రామా నికి ఎట్టకేలకు ఆదివారం ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. సోమిని, మొగవెల్లి, ఇప్పలగూడ, సుస్మిర్, గెర్రె గూడ, దొడ్డిగూడ, నాగెపల్లి గ్రామాల ప్రజలకు ఇంతకాలం బస్సు సౌకర్యం లేక పోవడంతో మండల కేంద్రానికి చేరుకోవాలంటేనే ఇబ్బందులు పడే వారు. తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడి పించాలని ఆసిఫాబాద్ డిపో వారికి వినతి పత్రాలు సమర్పించడంతో ఇప్పుడు మోక్షం కలిగినట్లు ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ బస్సు కాగజ్ నగర్ నుంచి పెంచికల్‌పేట మీదుగా ఉదయం, సాయంత్రం సోమిని వెళ్లనున్నట్లు డ్రైవర్, కండక్టర్ తెలిపారు.

సోమినికి వచ్చిన బస్సు వద్ద గ్రామస్తులు

ఘనంగా పల్లవి స్కూల్ వార్షికోత్సవం

జడ్జికి జ్ఞాపికను అందిస్తున్న పల్లవి స్కూల్ ప్రిన్సిపాల్

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 21: మంచిర్యాల లోని పల్లవి మోడల్ స్కూల్ వార్షికోత్సవం శనివారం పట్టణంలోని పటేల్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆట,పాటలు, కళాప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శ్రీనివాసులు, అడిష నల్ సీనియర్ సివిల్ జడ్జి అర్పితారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య పాల్గొన్నారు. పిల్లల మేధాశక్తిని పెంపొందించేలా అన్ని విషయాల్లో ముందుంచేలా పల్లవి మోడల్ స్కూల్ ముందుంటుందని యాజమాన్యం పేర్కొంది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చేనేని భీమయ్య వర్ధంతికి ఆదివాసీలు తరలిరావాలి

కాసిపేట, ఏప్రిల్ 21 : కాసిపేట మండలం మద్ది మాడకు చెందిన ఆదివాసీ ఉద్యమ పోరాటయో ధుడు, అమరుడు చేనేని భీమయ్య 36వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ నెల 24న మద్దిమాడలో నిర్వ హించనున్నామని ఆది వాసీ గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎంపీపీ రొడ్డ లక్ష్మి, ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆదివారం మద్దిమాడ గ్రామంలో వర్ధంతి నిర్వహణ సమావేశం నిర్వహించారు. ప్రతి సంవ త్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చేనేని భీమయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించనున్నట్లు కాసిపేట మండలంలోని అన్ని ఆది వాసీ, గిరిజన సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ రొడ్డ లక్ష్మి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు రొడ్డ రమేశ్, ఆడె జంగు, ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల బాపన్న, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు సంద్ర భూమన్న, ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం మండల అధ్యక్షుడు బద్దీ శ్రీని వాస్, ఉపాధ్యక్షుడు భీమిని మహేందర్, సాంస్కృతిక కార్య దర్శి రెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ రొడ్డ లక్ష్మి, ఆదివాసీ సంఘాల నాయకులు

గ్రంథాలయానికి కూలర్ అందజేత

కోటపల్లి, ఏప్రిల్ 21 : కోటపల్లి మండల కేంద్రం లోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమ వుతున్న విద్యార్థులు ఎండవేడితో ఇబ్బంది పడుతుండగా విషయం తెలుసుకున్న కోటపల్లి వాస్తవ్యులు పనకంటి కపిల్ కూలర్‌ను గ్రంథాల యానికి విరాళంగా అంద జేశారు. కూలర్‌ను అంద జేసిన కపిల్‌కు పాఠకులు ధన్యవాదాలు తెలిపారు.

గ్రంథాలయంలో కూలర్‌ను ఏర్పాటు చేసిన కపిల్

పేద యువతి వివాహానికి బియ్యం అందజేత

బియ్యాన్ని అందిస్తున్న నాయకులు

భీమారం, ఏప్రిల్ 21 : మద్దికల్ గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన సుందిల్ల మాళవిక వివాహానికి 75 కిలోల బియ్యాన్ని అందించి, స్థానిక నాయకులు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, పోతం సమ్మన్న, షడంశెట్టి రమేశ్, వేల్పుల శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఒకరికి గాయాలు

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 21: లారీ ఢీకొని ఒకరికి గాయా లైనట్లు మంచిర్యాల పట్టణ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం లక్షెట్టిపేట మండలం వెంకట్రా వుపేట గ్రామానికి చెందిన పాల వ్యాపారి బత్తుల సత్తయ్య (50) ప్రతి రోజూ పాలను మంచిర్యాలకు తీసుకవచ్చి హోటళ్లలో పోస్తాడు. ఆదివారం కూడా పాలను పోసిన అనంతరం ఇంటికి నడుచుకుంటూ వెళ్లే క్రమంలో లక్ష్మీథి యేటర్ సమీపంలో బైపాస్ రోడ్డు వైపు నుంచి వచ్చిన లారీ వెనకాల నుంచి వచ్చి ఢీకొట్టినట్లు తెలిపారు. సత్తయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అతని మిత్రుడు దామరల్లి మల్లేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జితో ప్రజలకు తప్పని తిప్పలు

- తరచుగా రాకపోకలకు ఇబ్బందులు
- శాశ్వత పరిష్కారం చూపాలని తాండూర్ వాసుల వినతి

ఇటీవల తాండూర్‌లో రైల్వే అండర్ బ్రిడ్జిలో నిండిన నీళ్లు

గుంతలమయంగా మారిన అండర్ బ్రిడ్జి రోడ్డు

మండల కేంద్రంలోని రేచిని రోడ్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో గల రైల్వే అండర్ బ్రిడ్జి మొత్తం తరచుగా నీరు నిలిచిపోవడంతో పాటు రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత రైల్వే శాఖ అధికారులు చొరవ తీసుకొని ఎప్పటికప్పుడు నీరు తొలగించడంతో పాటు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, అండర్ బ్రిడ్జి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని తాండూర్ ప్రజలు కోరుతున్నారు.

-తాండూర్, ఏప్రిల్ 21

సింగరేణి

బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి

- ఏఐటీయూసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య

మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 21: కేంద్ర ప్రభుత్వం సింగరేణికి నేరుగా బొగ్గు గనులను కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారా మయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నస్పూర్‌కాలనీలోని సింగరేణి గార్డెన్‌లో ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణికి నూతన బొగ్గు గనులపై యాజమాన్యంతో చర్చిస్తున్నట్లు తెలిపారు. గతంలో సింగరేణికి నేరుగా బొగ్గు గనులను కేటాయించారని, ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తామని తెలిపారు. వేలం బిడ్‌లో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి అను మతులివ్వాలని డిమాండ్ చేశారు. మునుపెన్నడూ లేని విధంగా కార్మికుల కష్టంతో సింగరేణి వార్షిక లక్ష్యాలు సాధించడం అభినం దనీయమని, కార్మికులను ప్రోత్సహించేందుకు బంగారం లేదా వెండి నాణేలు బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్మికులకు నాణ్య మైన పనిముట్లు అందజేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కార్మికులకు ఉద్యోగోన్నతులు నిలిపివేయడం సరికా దని, సాధారణ ఎన్నికల్లో ఎన్నికల విధులు కేటాయిస్తున్న సింగ రేణి ఉద్యోగులకు ఓడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది డిసెంబర్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగినప్పటికీ ఇంత వరకు గుర్తింపు పత్రం ఇవ్వలేదని, వెంటనే యాజమాన్యం గుర్తింపు పత్రం అందజేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నాయకులు వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బాజీసైదా, నాగ భూషణం, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెల్డర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రికి వినతి

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం ఇస్తున్న ఐటీఐ అభ్యర్థులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 21 : సింగరేణిలో ఖాళీగా ఉన్న వెల్డర్ పోస్టుల భర్తీకి నోటి ఫికేషన్ జారీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలివ్వా లని కోరుతూ ఆదివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సింగరేణి ప్రాంత ఐటీఐ వెల్డర్ అభ్యర్థులు వినతి పత్రం ఇచ్చారు. ఐటీఐ అభ్య ర్థులు శ్రీపల్లి రాజు, బైరోజు కృష్ణాచారి, శంకర్, నాగరాజు గోదా వరిఖనిలో మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతి పత్రం ఇచ్చారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న వెల్డర్ పోస్టులు భర్తీకి ఎక్స్‌టర్నల్ అభ్య ర్థులకు నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉన్నాయని చెప్పారు. కార్మికుల పిల్లలు వెల్డర్ కోర్సులో ఉత్తీర్ణులై ఉన్నారని చెప్పారు. సింగరేణి ఉద్యోగాలు కల్పిస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

పోస్టర్ విడుదల చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రెబ్బెన, ఏప్రిల్ 21 : సింగరేణిలోని అన్ని గనుల్లో 138వ మేడేను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని ఏఐటీయూసీ బెల్లం పల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. బెల్లం పల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీలో ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరు ద్ధరణకు బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి, దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలు రక్షించుకోవడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగరేణి కోల్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ అధ్యక్షుడు అరికిల్ల స్వామి, నాయకులు సతీశ్, కృష్ణ, సంతోష్, వేముర్ల స్వామి, రాజు పాల్గొన్నారు.

ఉచిత మానసిక వైద్య శిబిరం

కాగజ్‌నగర్, ఏప్రిల్ 21: కాగజ్‌నగర్‌లోని ద్వారకానగర్ సరస్వతీ శిశుమందిర్ విద్యాలయంలో మంచిర్యాల మైండ్ మ్యాటర్స్ న్యూరో సైక్రియాట్రి సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మానసిక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్యులు రవివర్మ, సాయి లక్ష్మి మానసిక రోగులకు వైద్య పరీక్షలు చేశారు. కాగజ్‌నగర్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల మానసిక రోగులు హాజరయ్యారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరీ

ప్రిన్సిపాల్ కారును కడుగుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 21: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో ఔట్‌సోర్సింగ్ విధానంలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగు లతో ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్‌కుమార్ వెట్టిచాకిరీ పనులు చేయిస్తుండడం విమర్శలకు తావిస్తున్నది. కళాశాలలో పనులు చేయించాల్సిన ఉద్యోగులతో తన సొంత పనులు చేయించుకుం టున్నారని సమాచారహక్కు చట్టం పరిరక్షణ నియోజకవర్గ ఇన్ చార్జి రత్నం సోము ఆదివారం ఆరోపించారు. కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో ప్రిన్సిపాల్ తన కారును కడిగించుకుం టున్న ఫొటోలు బహిర్గతమవడం ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తున్నది. చెప్పిన పనులు చేయని ఉద్యోగులను ప్రిన్సిపాల్ ఇబ్బందులు పెడుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రిన్సిపాల్ తీరుపై వారు ఆదివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఉద్యోగులను సొంత పనులకు వాడుకుంటున్న ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.